# శ్రీధర్ మృతి పట్ల మంత్రి పువ్వాడ సంతాపం

- బలపేటలోని వారి నివాసంలో శ్రీధర్ భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు

3వ పేజీలో..



కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
మంగళవారం 11, జులై 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## ప్రతీఒక్కరు తప్పనిసరిగా

# లైసెన్స్ తీసుకోవాలి

- సెప్టెంబర్ 23 వరకు ప్రతి రోజూ ఈ ప్రక్రియ కొనసాగుతుంది
- నేటి వరకు మొత్తం 259 మందికి లైసెన్స్
- ఎల్ఎల్ఆర్‌లు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రోడ్లపై వాహనాలు నడుపుతున్న ప్రతి యువకుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న ఉచిత లైసెన్సు కార్యక్రమం ఉధృతంగా కొనసాగుతుంది. వీడీఓస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో ప్రమాదాల నివారణ కోసం పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. నిన్న ఆన్లైన్ చేసుకున్న వారికి నేడు లెర్నింగ్ లైసెన్స్(ఎల్ఎల్ ఆర్) ధృవ పత్రలను సోమవారం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా పత్రలను పంపిణి చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవలే కాలంలో వాహనాలు విపరీతంగా పెరిగాయని, వాహనాలు నడు పుతున్న వారి సంఖ్య నాలుగు ఇంతలు పెరిగిందన్నారు. దాన్ని దృష్టిలో ఉంచుకుని 18సంవత్సరాలు నిండిన ప్రతి మిగతా 2లో..




## అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు

# అమలు చేయాలి

- గ్రాడ్యూట్ పెన్షన్ సౌకర్యం కల్పించాలి..
- కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి
- ఖమ్మంలో నల్ల చీరలతో పది కిలోమీటర్ల పాదయాత్ర
- పాల్గొన్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, కార్యదర్శి కె.సుధారా

2లో

# కసాయి తండ్రి

## ఇద్దరు పిల్లల్ని చంపి పరార్

మధిర, కెరటం న్యూస్

ఇద్దరు పిల్లల్ని చంపి పరారైన కసాయి తండ్రి. వివారాలు ఇలా ఉన్నాయి.. మధిర మండలం రాయపట్నం గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన పార్శపు శివరామ గోపాల్ తన ఇద్దరు మిగతా 2లో..



## యువత, విద్యార్థులను ఉన్నతులుగా

# తీర్చిదిద్దుతా..

- ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ గాలి వెంకటాద్రి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఈ దేశ భవిష్యత్తు విద్యార్థులు యువత మీద ఆధారపడి ఉన్నందున వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పనిచేస్తానని ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ గాలి వెంకటాద్రి అన్నారు 30 రోజులు ఆన్లైన్ క్లాసులు రెండు రోజులు ఆఫ్ లైన్స్ క్లాసులు ఖమ్మం శ్రీ బాలాజీ ఎస్టేట్స్ ఆఫీస్ నందు నిర్వహించడం జరిగింది ఈ ట్రైనింగ్ లో వివిధ అంశాలపై శిక్షణ పొంది ఉత్తమ ట్రైనర్ గా ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫికెట్ పొందడం ఆనందంగా ఉందని గాలి వెంకటాద్రి అన్నారు. ఈ సందర్భంగా వెంకటాద్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న టెన్త్ క్లాస్ మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్ష సమయంలో ఒత్తిడికి గురికాకుండా మిగతా 2లో..





# ప్రతీఒక్కరు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి..)

యువతీ, యువకుడు లైసెన్స్ పొందాలని కోరారు. లైసెన్స్ పొందాలంటే చాలా సమయం వేచి ఉండాలనే కారణంతో చాలా మంది తీసుకోవడానికి నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇలా అనేక మంది వివిధ ఘటనలలో అనుకొని ప్రమాదాల్లో తమ ప్రాణాలను పోగొట్టుకున్నారని పేర్కొన్నారు. అలాంటి వారి కోసమే డ్రైవింగ్ లో పలు సూచనలు, సురక్షిత డ్రైవింగ్ కోసం లైసెన్స్ తీసుకుని సురక్షితంగా ఉండాలని సూచించారు. ఇప్పటి వరకు నేను చేసిన అనేక కార్యక్రమాల్లో యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వగలగటం చాలా సంతృప్తిని ఇచ్చిందన్నారు.




వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో అనేక పనులు పరిష్కరించపడ్డాయని, వాడ వాడలో పువ్వాడ ఉండడు అని పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని అవి మానుకుంటే మంచిదన్నారు. పువ్వాడ.. వాడల్లో కాదు ప్రజల గుండెల్లో ఉన్నాడని, అది తెలిసిన మీరు భయంతో గుండెలు బాదుకుంటున్నరని విమర్శించారు. కొందరు వక్ర బుద్ధితో ఖమ్మంలో నీచ రాజకీయాలు చేస్తున్నారని, సభ్యసమాజం తలదించుకునే విధంగా రాజకీయాలు చేయడం ద్వారా ప్రజల్లో మీరే పలచన అవుతారని గుర్తుంచుకోవాలన్నారు.

మొత్తం నేడు 103 మంది స్లోట్ బుక్ చేసుకోగా, 156 మందికి ధృవ పత్రలను అందజేశారు. నేటి వరకు మొత్తం 259 మంది లైసెన్స్ పొందారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కిషన్ రావు, జిల్లా మెంబర్ వల్లభనేని రామారావు, సుడా చైర్మన్ విజయ్ కుమార్, వరప్రసాద్, కృష్ణ, కార్పొరేటర్ లు నాగండ్ల కోటేశ్వరరావు, సర్పంచ్ మెంటేం రమారావు, దొరెపల్లి శ్వేత, నాయకులు పైడిపల్లి సత్యనారాయణ, పల్వంచ కృష్ణ, షేక్ .షకీనా ,తన్నీరు శోబారాణి, తాజుద్దీన్ ఉన్నారు.



# యువత, విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతా..

(మొదటిపేజీ తరువాయి..)

ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం కావటానికి అవసరమైనటువంటి మెలకువలను అందించడం మరియు యువతను సన్మార్గంలో పెట్టడం కోసం అవసరమైన వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులను నిర్వహించి వారిని చైతన్య పరచడం ధ్యేయంగా పెట్టుకుంటానని అన్నారు. గంప నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో గత అనేక సంవత్సరాల నుంచి ఇంటికో స్పీకర్ ఊరికో ట్రైనర్ ఉండాలనే నినాదంతో విజ్ఞాన దానం మహాదానమని నమ్మే వేలాదిమంది శిక్షకులను తయారుచేసి అనేక రంగాల్లో పనిచేస్తున్నటువంటి వారికి ఆయా రంగాల్లో రాణించటం కోసం మెలుకువలు నేర్పించడం కోసం ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి ఎంతోమందికి విజ్ఞాన దానాన్ని అందిస్తున్నటువంటి శ్రీ గంప నాగేశ్వరరావు గారికి మరియు వారి టీమ్ అందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఖమ్మంలో నిర్వహించినటువంటి 108వ బ్యాచ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ కు ఆకుల వెంకటేశ్వర్లు మరియు మారోజు రమేష్ గారు కోఆర్డినేటర్స్ గా వ్యవహరించారని తెలిపారు. మరియు మెంటర్స్ గా పి యాదగిరి, ఎండి ఆశా బేగం, ఎండి నవాబ్ పాషా, తదితరులు ఈ శిక్షణ కార్యక్రమంలో పనిచేశారని తెలిపారు.

# కసాయి తండ్రి

(మొదటిపేజీ తరువాయి..)

పిల్లల్ని చంపి పరారైయ్యాడు. భార్య ఆరోగ్య మధ్య పార్శపు శివరామ గోపాల్ కు తరచూ గొడవలు జరగడంతో భార్య ఆరోగ్య ఇంట్లో లేని సమయంలో సాయంత్రం 4:30 నిమిషాలకు పిల్లలను స్కూలు నుండి తీసుకొచ్చి చంపి దుప్పట్లో మూటకట్టిపరారయ్యాడు. చిన్నారులు రామకృష్ణ(8) మూడో తరగతి, ఆరాధ్య (6) ఒకటో తరగతి రాయపట్నం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నట్లు సమాచారం. చిన్నారులను పోస్టుమార్టం నిమిత్తము మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సింది. నిందితుడిపై గతంలో పలు దొంగతనం కేసులు నమోదైనట్లు తెలిసింది.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలి, అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా నిరసన దినం లో భాగంగా ఖమ్మంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్ నుండి కొత్త కలెక్టరేట్ వరకు నల్ల చీరలతో పది కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కరు పాల్గొన్నారు. ధర్నా చౌక్ లో జరిగిన సభలో వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు అవుతుంది ఈ కాలంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదు. ఈ కాలంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు అనేకరెట్లు పెరిగాయి. పెరిగిన ధరలకనుగుణంగా కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల వేతనాలు పెంచటం లేదు. 2018లో టీచర్లకు రూ.1,500/-లు, హెల్పర్లకు రూ. 750/-లు, మినీ వర్కర్లకు రూ.1,250/-లు కేంద్ర ప్రభుత్వం పెంచిందని పేర్కొన్నారు. కానీ కేంద్రం వాటా తన బడ్జెట్ను 40% తగ్గించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని చెల్లించడం సాధ్యం కాదని చెబుతున్నారు. వేతనాలే కాదు బడ్జెట్ తగ్గింపు వల్ల మొత్తం ఐసిడిఎస్ సేవలకు అంతరాయం కలుగుతుందని 2013లో 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం, పెన్షన్, ఇ.ఎస్.ఐ., ఉద్యోగ భద్రత కల్పించాలని సమావేశం తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని 9 సం?రాల నుండి కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. 2022 ఏప్రిల్ 25న అత్యున్నత. న్యాయస్థానం సుప్రీం కోర్టు దేశవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు 1972 చట్టం ప్రకారం గ్రాట్యుటీకి అర్హులని తెలియజేసింది. వెంటనే గ్రాట్యుటీని అంగన్వాడీ ఉద్యోగులకు చెల్లించాలని సుప్రీం కోర్టు తెలియజేసింది. కానీ సంవత్సరం దాటినా ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం గ్రాట్యుటీపైన స్పందించడం లేదు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కేడ్లను కేంద్ర ప్రభుత్వం తెచ్చింది. లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే అంగన్వాడీ ఉద్యోగుల హక్కులు ప్రమాదంలో పడే అవకాశం ఉంది.

కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని వారు విమర్శించారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కూడా 9 సం?రాలు దాటింది. కానీ ఈ కాలంలో ఖాళీ పోస్టుల భర్తీని కూడా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టలేదుల 2017 నుండి అంగన్వాడీ ఉద్యోగులకు టిఎ, డిఎ లు చెల్లించడం లేదు. 2018లో కేంద్రం పెంచిన వేతనాలు నేటికీ చెల్లించలేదు. 2015 నుండి మెనూ ఛార్జీలు పెంచలేదు. సకాలంలో వేతనాలు, బిల్లులు చెల్లించడం లేదు. ఆన్లైన్లో అనేక యాప్లు పెట్టి పని భారాన్ని పెంచుతున్నది. ఆసరా, కళ్యాణ లక్ష్మీ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అంగన్వాడీ ఉద్యోగులు అనర్హులని ప్రభుత్వం చెబుతున్నది..! ఇటు కనీస వేతనం లేక, అటు సంక్షేమ పథకాలు అమలుకాక రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇంకా అనేక సమస్యలు పరిష్కారం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వ పెండింగ్లో పెడుతున్నది. ఈ సమస్యల పరిష్కారానికి అంగన్వాడి వర్కర్లందరూ ఐక్య పోరాటాలకు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ విష్ణువర్ధన్ కళ్యాణ వెంకటేశ్వరరావు అంగన్వాడి వర్కర్ %డ% హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.రమ్య, కే. సుధారాధ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బి. కోటేశ్వరి జిల్లా నాయకులు పద్మ, రత్నకుమారి, ఉదయశ్రీ, సకినా, పాపారాణి, శకుంతల, అచ్చమాంబ. విజయలక్ష్మి, ఉమా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరి చంద్రశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి పెరుమలపల్లి మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.







# శ్రీధర్ మృతి పట్ల మంత్రి పువ్వాడ సంతాపం



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మానుకొండ రాధా కిషోర్ ద్వితీయ కుమారుడు మానుకొండ శ్రీధర్ అకాల మృతి పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు సంతాపం వ్యక్తం చేశారు. బలపేటలోని వారి నివాసంలో ఉంచిన శ్రీధర్ భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అతి చిన్న వయసులో గుండె నొప్పితో మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. మనుకొండ రాధా కిషోర్ కుటుంబాన్ని మంత్రి పువ్వాడ ఓదార్చారు. శ్రీధర్ ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

### మానుకొండ శ్రీధర్ మృతికి ఎంపీ వద్దిరాజు సంతాపం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిశోర్ కుమారుడు శ్రీధర్ అకాల మృతికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వెలిబుచ్చారు.చిన్న వయస్సులోనే శ్రీధర్ గుండెపోటుతో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని తన సంతాప సందేశంలో రవిచంద్ర పేర్కొన్నారు.శ్రీధర్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ రవిచంద్ర తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### మానుకొండ శ్రీధర్ మృతికి మాజీ మంత్రి రేణుక నివాళులు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మనుకొండ రాధకిషార్ కిషోర్ ద్వితీయ కుమారుడు శ్రీధర్ సోమవారం ఉదయం గుండె పోటు తో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి,టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ వారి నివాసానికి చేరుకొని శ్రీధర్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

### మానుకొండ కుమారుడి మరణ వార్త దిగ్భ్రాంతికి గురైన వడ్డెబోయిన

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధా కిషోర్ గారి ద్వితీయ కుమారుడు ఈరోజు ఉదయం అకస్మాత్తుగా గుండెపోటుకు గురై అకాల మరణం చెందిన మానుకొండ శ్రీధర్ (25) గారి భౌతిక కాయాన్ని సందర్శించి 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు, మరియు 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ పూలమాలలు వేసి నివాళులు అర్పించినామని తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ మానుకొండ శ్రీధర్ మరణ వార్త చాలా దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగిశెట్టి రాధాకృష్ణ, ఆర్ కృష్ణ, బండారు శ్రీను, ఎం నాగభూషణం, గురుమూర్తి, ఎండి జానీ, అనిశెట్టి గిరి, తదితరులు ఉన్నారు.

### మానుకొండ శ్రీధర్ అకాల మృతికి తమ్మినేని, పోతినేని, నున్నా సంతాపం

ఖమ్మం, 2023 జూల్కై, కెరటం న్యూస్: ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మానుకొండ రాధాకిశోర్ ద్వితీయ కుమారుడు శ్రీధర్ అకాల మృతికి సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. బాలపేటలోని రాధాకిషోర్ ఇంటికి వెళ్ళి శ్రీధర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. చిన్న వయస్సులోనే శ్రీధర్ గుండెపోటుతో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. శ్రీధర్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పోతినేని సంతాపం: ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మానుకొండ రాధాకిశోర్ కుమారుడు శ్రీధర్ అకాల మృతికి పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు ఒక ప్రకటనలో సంతాపం, కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు.



### నామ సంతాపం..

ఖమ్మం, జూలై 10, కెరటం న్యూస్: ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ ద్వితీయ కుమారుడు మానుకొండ శ్రీధర్ గుండెపోటు తో మృతి చెందడం పట్ల బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నాయకులు , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటన లో తీవ్ర డిగ్భ్రాంతి వ్యక్తం చేసి, సంతాపం ప్రకటించారు. విషయం తెలియగానే ఎంపీ నామ మానుకొండ రాధా కిషోర్ కు ఫోన్ చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు మానసిక స్థైర్యాన్ని కల్పించాలని, శ్రీధర్ ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థించారు నామ నాగేశ్వరరావు.

## మధురైలో పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయి సంఘం స్టడీ టూర్

- మూడు రోజుల పాటు జరిగే ఈ టూర్‌లో పాల్గొన్న ఎంపీ రవిచంద్ర

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయి సంఘం తమిళనాడు రాష్ట్రంలో పర్యటిస్తున్నది.మూడు రోజుల పాటు జరిగే ఈ స్టడీ టూర్ లో భాగంగా సోమవారం మధురై నగరంలో సంఘం చైర్మన్ రమేష్ విధూరియ అధ్యక్షుతన జరిగిన సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు.ఈ సమావేశానికి సంఘం సభ్యులు, సంబంధిత అధికారులు హాజరయ్యారు.



# ఎన్ఎస్పి క్యాంప్ పట్టణ ప్రకృతి వనంలో హరితహారం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్, రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం స్ఫూర్తి వాకర్స్ సంయుక్తంగా రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం మరియు స్ఫూర్తి వాకర్స్ ఆధ్వర్యంలో ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ సహకారంతో ఎన్ఎస్పి క్యాంప్ పార్క్ నిర్మల్ హృదయ స్కూల్ ప్రక్కన గల పట్టణ ప్రకృతి వనం నందు హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ పూనకొల్లు నీరజ పాల్గొని మొక్కలు నాటి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక చేపట్టిన హరితహారం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం మొత్తం పచ్చదనంతో నిండి ప్రకృతి వనరులతో కన్నుల విందుగా కనిపించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టారని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను మన కుటుంబ సభ్యులతో సమానంగా చూసుకుని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందన్నారు . ప్రకృతి పచ్చదనంగా ఉన్నప్పుడే సకలంలో వర్షాలు పండి పంటలు బాగా పండుతాయి అని గుర్తు చేశారు. నగరానికి అతి సమీపంలో ఉన్న ఎన్ఎస్పి క్యాంప్ పట్టణ ప్రకృతి వనమును మరింతగా అభివృద్ధి చేయడంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు . ఈ సందర్భంగా స్ఫూర్తి వాకర్స్ మరియు రోటరీ క్లబ్ సభ్యులు సాయంకాలం మహిళలు , వృద్దులు మరియు పిల్లలు వాకింగ్ చేయుటకు లైట్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని కావున వాకింగ్ ట్రాక్ పై లైటింగ్ ఏర్పాటు చేయాలని అలాగే ఓపెన్ జిమ్ము కావాలని, గ్రౌండ్ చుట్టూ వేసిన మొక్కలకు వాటర్ సదుపాయం కోసం వాటర్ పైప్ లైన్ ను నిర్మించాలని, మొక్కలు సంరక్షణ కొరకు చుట్టూ ఫెన్సింగ్ గ్రౌండ్లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా నిరోధించుటకు వాచ్మెన్ ను నియమించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 53వ డివిజన్ కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, రోటరీ క్లబ్ అధ్యక్షులు కోటేరు వెంకటరెడ్డి, కార్యదర్శి పోతనబోయిన ముత్తయ్య, కోశాధికారి పాలడుగు నాగేశ్వరరావు, పీడీజీ మల్లాది వాసుదేవ్, సాంబశివరావు, కాళ్ళ పాపరావు, మేకల బిక్షమయ్య మరియు కార్పొరేటర్లు బుర్రి వెంకట్, రాపర్తి శరత్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు పాల్గొన్నారు.

# జిపి వర్కర్ల సమస్య పరిష్కరించాలి: సిపిఎం

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్



తమ సమస్యలు పరిష్కరించాలని గత ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ ఉద్యోగుల,కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్ లో సోమవారం పెద్దతండా జోన్ కమిటీ సమావేశం నంది గామ నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగుల,కార్మికుల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుండటంతో గ్రామాల్లో పారిశుధ్యం శుభ్రంగా లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు.వర్షాకాలం ప్రారంభం కావున గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని,సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు.పెద్ద తండా జోన్ పరిధిలో అర్హులైన వారికి ఇండ్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు, పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జోన్ కన్వీనర్ నందిగామ కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ మొరబోయిన పుల్లయ్య, నాయకులు పొన్నెకంటి సంగయ్య, వడ్లమూడి నాగేశ్వరరావు, బైరబోయిన సాయిబాబా,కష్టాల అంటోని,ఏటుకూరి ప్రసాదరావు, నూకల బాలరాజు, రఘు,కౌసల్య, అచ్చమ్మ,అంజయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాతా ఝాన్సీ మృతికి

# సిపిఎం జిల్లా కమిటీ సంతాపం

- **సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని నివాళులు**

ఖమ్మం, కెరటం న్యూస్



జన విజ్ఞాన వేదిక మాజీ జిల్లా అధ్యక్షుడు రిటైర్డ్ లెక్చరర్ తాత రాఘవయ్య సతీమణి తాత ఝాన్సీ ఈరోజు ఉదయం అనారోగ్యంతో ఖమ్మంలో వారి స్వగృహంలో మరణించారు. ఖమ్మం నగరంలోని ఆదిత్య థియేటర్ రోడ్లోని వారి స్వగృహంకు వెళ్లి ఝాన్సీ మృతదేహాన్ని సందర్శించారు. తమ్మినేని పూలమాల వేసి నివాళి అర్పించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆమె మృత దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. ఆమె మృతికి సంతాపం, కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో బోడెపూడి విజ్ఞాన కేంద్రం మేనేజర్ వై. శ్రీనివాసరావు, బివికె సభ్యులు శివన్నారాయణ, బాబురావు, గోవిందరావు ఆల్ ఇండియా పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోపీచంద్, కళ్యాణం నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

**పోతినేని సంతాపం:** ఝాన్సీ మృతి పట్ల పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు.




## ఏకకాలంలో రూ.లక్ష

# రుణమాఫీ చేయాలి

- మాదినేని రమేష్ డిమాండ్

తల్లాడ, కెరటం న్యూస్

తల్లాడ స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణపు కృష్ణయ్య అధ్యక్షతన ధర్నా జరిగింది ఈ ధర్నా నుద్దేశించి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని రైతుబంధు పేరుతో రైతులకు రావలసిన ఉచిత ఎరువులు విత్తనాలు యంత్ర పరికరాలు బంద్ చేసి భూస్వాములకు లబ్ది చేస్తుందని కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారిన నల్ల చట్టాలను అమలు చేస్తుందని వ్యవసాయ రంగాన్ని కార్పొరేటర్లకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందని ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయల రుణమాఫీ ని ఇవ్వాలని ధరణి సమస్యలు పరిష్కరించాలని 14 లక్షల ఎకరాల పోడు భూమి పంచుతానని చెప్పి కేవలం నాలుగు లక్షల ఎకరాలకే అదీ గత ప్రభుత్వాలు ఇచ్చిన పట్టాలు మరలా ఇచ్చి పోడు రైతులను మభ్యపెడుతున్నారని అన్నారు వెంటనే రైతాంగ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు జిల్లా నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి,శీలం పకీరమ్మ నల్లమోతు మోహన్ రావు,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు,పులి వెంకట నరసయ్య,పేరసాని వెంకటయ్య,గండమాల ఆనందరావు,ఐలూరు కోటిరెడ్డి,ఐలూరి సత్యనారాయణ రెడ్డి, మన్నేపల్లి అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల

# సమస్యలు పరిష్కరించాలి

- **కనీస వేతనం అమలు చేయాలి**
- **సిఐటియు జిల్లా నాయకులు ఎర్రా శ్రీకాంత్**

చింతకాని, కెరటం న్యూస్

మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్రకు అప్పజెప్పాలని నిర్ణయం ఉపసంహరించుకోవాలని, ఎరియర్స్‌తో సహా జీవో నెం. 8 ప్రకారం వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా నాయకులు ఎర్రా శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం చింతకాని మండల కేంద్రంలో మధ్యాహ్న బోజన కార్మికుల సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు 2022 మార్చి బడ్జెట్ సమావేశాల సందర్భంగా వేతనాలు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించినప్పటి నుంచి ఎరియర్స్ తో సహా జీవో నెం. 8 ప్రకారం చెల్లించాలని, కొత్త మెనూ సవరించాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ అక్షయ పాత్రకు అప్పజెప్పాలని నిర్ణయం ఉపసంహరించుకోవాలని, ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జూలై 13 లోపు సమస్యలు పరిష్కరించని యెడల జూలై 14 తర్వాత నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు భూక్యా శ్రీను,మండల కన్వినర్ గద్దం రమణారావు,నాయకులు షేక్ హిమామ్,తలారి లక్ష్మీనారాయణ, మధ్యాహ్న భోజన కార్మికుల మండల కార్యదర్శి తలారి రాణి ,కార్మికులు చుక్కమ్మ ,సువార్త ,శేషమ్మ,రాధమ్మ,పద్మావతి తదితరలు పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన స్థంభాద్రి పురోహిత

# యూత్ క్రికెట్ పోటీలు

- **పురోహిత టోర్నమెంట్ విజేతగా మోపేదేవి జట్టు (ఆంధ్రప్రదేశ్)**
- **విజేతలకు బహుమతులు అందజేసిన డా.కూరపాటి ప్రదీప్ కుమార్, బ్రాహ్మణ సంఘం నేతలు**



వనం నాగయ్య, కెరటం న్యూస్

స్థంభాద్రి పురోహిత యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ నుండి 10(సోమవారం) వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి పురోహిత బ్రాహ్మణ క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ఘనంగా ముగిసింది. స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో పురోహిత యువకులు అవధానుల . సాయినాథ్ శర్మ, రంగావజ్జుల దిలీప్ శర్మ, అవదానుల సంతోష్ శర్మ, శేషబట్టర్ ప్రశాంతా చార్యులు యడవల్లి అనిరుధ్ శర్మ క్రికెట్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో ఆంధ్రా, తెలంగాణ ప్రాంతాల నుండి మొత్తం 16 జట్లు పాల్గొన్నాయి. కాగా సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో మోపిదేవి మహావీర్ జట్టు ఆంధ్రప్రదేశ్, మహాదేవ్ మంగ్స్ జట్టు హైదరాబాద్ వారు ఫైనల్ చేరుకున్నారు. మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ మహాదేవ్ జట్టు 9.2ఓవర్లలో 53 రన్స్ కు అలౌట్ అయింది. ఆ తరువాత



బ్యాటింగ్ చేసిన మోపిదేవి మహావీర్ జట్టు 7 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 55 పరుగులు చేసి విజయం సాధించింది. పురోహిత టోర్నమెంట్ విజేతగా మోపేదేవి జట్టు (ఆంధ్రప్రదేశ్) రన్నర్ గా హైదరాబాద్ జట్టు (తెలంగాణ) నిలిచాయి. మూడవ స్థానంలో అన్నవరం జట్టు నాలుగవ స్థానంలో విజయవాడ జట్టు నిలిచాయి. విజేతలకు ప్రముఖ చిన్న పిల్లల డా.కూరపాటి ప్రదీప్ కుమార్, అర్చకులు శేష బట్టర్ రఘునాదాచార్యులు. వైదిక సంఘం నాయకులు తాటికొండల సీతారామ శాస్త్రి, సురావజ్జుల వాసు శర్మ, ఆమంచి సురేష్ శర్మ, మహమ్మద్ మతిన్, ఓలేటి సాంబమూర్తి, సీఎంఆర్ షాపింగ్ వారు, అనీల్ కుమార్ జట్టు సభ్యులకు ట్రోఫీలు అందించారు. ఈ క్రీడల నిర్వహణకు సహకరించిన పెద్దలకు, మిత్రులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## యూనిఫాం సివిల్ కోడ్‌ను

# వ్యతిరేకిస్తున్నాం..

- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన భారత ప్రజల ఐక్యతను చీల్చేందుకు కేంద్ర ప్రభుత్వ తీసుకునే నిర్ణయాలను తాము నిర్ద్వందంగా తిరస్కరిస్తామని, అందులో భాగంగానే ఉమ్మడి పౌర స్మృతి (యుసిసి) బిల్లును వ్యతిరేకిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తీసుకున్న నిర్ణయం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మద్దతు తెలిపారు. దేశాభివృద్ధిని విస్మరించి ఇప్పటికే పలు రకాలుగా దేశ ప్రజల నడుమ చిచ్చు పెడుతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం, ఉమ్మడి పౌర స్మృతి (యూనిఫామ్ సివిల్ కోడ్) పేరుతో మరోమారు దేశ ప్రజలను విభజించేందుకు కుయుక్తులు పన్నుతున్నదని, విభిన్నప్రాంతాలు, జాతులు, మతాలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతులు కలిగి.. యుసిసి బిల్లుతో దేశంలో ప్రత్యేక సంస్కృతి కలిగిన గిరిజనులు, పలు మతాలు, జాతులు, ప్రాంతాలతో పాటుగా హిందూ మతాన్ని ఆచరించే ప్రజలు అయోమయానికి గురికాకుండా సిఎం కేసీఆర్ గారు స్పష్టమైన విధానాన్ని ప్రకటించారని పేర్కొన్నారు. తెలంగాణలో కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతూ తమ రాజకీయ పాబ్బం గడుపుకుంటున్న బిజెపి ప్రభుత్వంకు ప్రజలు తగిన రీతిలో బుద్ది చెబుతారని చెప్పారు.

# రుణమాఫీ, ధరణి సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు వైరాలో ప్రదర్శన, ధర్నా



వైరా, కెరటం న్యూస్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ విధానాలు రైతులకు వ్యతిరేకం గా ఉన్నాయి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు, సోమవారం వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఏక కాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ వెంటనే చేయాలని, ధరణి సమస్యలు పరిష్కారం చేయాలని, సాధాబైనం దరఖాస్తులు పరిశీలించి అర్హులైన వారికి పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి, అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారం పంపిణీలో మిస్ అయిన రైతులకు పరిహారం అందించాలి అని డిమాండ్ చేస్తూ భారీ ప్రదర్శన నిర్వహించి వైరా తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం. వైరా తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఐదు సంవత్సరాల అవుతున్న రైతు రుణమాఫీ చేయలేదని రెండు విడతలుగా, ఇరవై ఐదు వేల, ముప్పై ఐదు వేల రూపాయలు రుణం ఉన్న రైతులకు మాత్రమే నేటివరకు మాఫీ అయింది అని మిగితా రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూసి సకాలంలో బ్యాంకు లకు తిరిగి రుణాలు చెల్లించకపోవడంతో అధిక వడ్డీ భారం రైతులపై పడుతుంది అన్నారు, ధరణి పోర్టల్ రద్దు చేయడం కాకుండా సాగు భూములు కల్గి ఉన్న రైతులు అందరికీ ధరణి పోర్టల్ ద్వారా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి అని , నాలుగు సంవత్సరాల క్రితం ప్రభుత్వం సేకరించిన సాధాబైనం దరఖాస్తులు పరిశీలించి అర్హులైన వారికి పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి అని డిమాండ్ చేశారు మార్చి ఏప్రిల్ నెలల్లో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ లో మిస్ అయిన రైతులకు పరిహారం అందించాలి అని డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ విధానాలు రైతులకు వ్యతిరేకం గా ఉన్నాయి అని పంటల బీమా పథకం సమగ్ర విత్తన విధానం లేకపోవడం వల్ల రైతులు లక్షల కోట్ల రూపాయల వ్యవసాయ సీజన్లో నష్టపోతున్నారు అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు అనుకూల పంటల బీమా, విత్తన విధానం రూపొందించాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతినిప్పు చలపతిరావు జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు , సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, సొసైటి వైస్ చైర్మన్ కోణితన కోటేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు, హరి వెంకటేశ్వరావు, బెజవాడ వీరభద్రం,పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నర్సయ్య, పురుషోత్తం,ద్రోణాదుల నాగేశ్వరరావు, శీలం వెంకటరెడ్డి, తోట కృష్ణవేణి, ఎస్ కె జానిమియా మజీద్ బి, రహెన, ఫాతిమా, గట్టమ్మ, నర్వనేని చిన్న సత్యనారాయణ, వెంపటి రాజా, మురళి తదితరులు పాల్గొన్నారు.



## ప్రవేట్, సెమీ కార్పొరేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో

# అధిక ఫీజులు అరికట్టాలి

- **డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్**

ఖమ్మం టౌన్-కెరటం న్యూస్

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 12వ తారీకున తలపెట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందుకు భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ తెలిపారు. స్థానిక ఖమ్మం సంఘం కార్యాలయంలో జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్ అధ్యక్షులు జరిగిన సమావేశంలో షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ జులై 12న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన విద్యాసంస్థల బందుకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ప్రత్యక్షంగా పరోక్షంగా బందులో పాల్గొంటుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమైన నెల రోజులు గడుస్తున్నా ఇంకా పాఠ్యపుస్తకాలు అందలేదని, అనేక స్కూల్స్లో మూత్రశాల సమస్యలు ఇంకా ఉన్నాయని, టీచర్స్ సమస్యతో కొన్ని స్కూల్ ఇబ్బంది పడుతుంటే, విద్యార్థులు లేక మరికొన్ని పాఠశాల మూసివేస్తున్న దుస్థితి కనపడుతుందని ఈ రెండిటికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన సందర్భంగా అన్నారు. మరొక పక్క విచ్చలవిడిగా ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు అనుమతులు ఇచ్చి, ఎటువంటి నిబంధన లేకుండా విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేసుకునే అవకాశం కల్పిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలకు మౌలి వసతులు కల్పించుకుండా మూసివేసే కుట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు.

ప్రవేట్ కార్పొరేట్ సెమీ కార్పొరేట్ స్కూల్లో ఫీజుల మోత మోగిస్తున్నారని, విద్యా హక్కు చట్టం 2009 తుంగలో తొక్కి ఇష్టం వచ్చిన రీతిలో గవర్నమెంట్ బాడీ లేకుండా ఫీజు వసూలు చేస్తున్నారని, స్కూల్లోనే బుక్స్, షూస్ ఇతర సామాగ్రి ఎక్కువ రేట్లకు అమ్ముతూ తల్లిదండ్రులు మోసం చేస్తున్నారని వీటిపై నియంత్రం లేదని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీచరు పోస్టులు లెక్చర్ పోస్టులు ఎన్నో పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయకుండా ఎలా విద్యాసంస్థలు బాగుపడతాయని ఆయన ప్రశ్నించారు. వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి న్యాయమైన డిమాండ్స్ కోసం జరుగుతున్న బందుకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని, ఈ బందుకు ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలు యాజమాన్యాలు స్వచ్ఛందంగా సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కూరపాటి శ్రీను, భయ్యా బాలాజీ, ఇనపనూరి వర్షిత్, శ్యామ్, శభాష్ రెడ్డి, సాయికిరణ్, వెంకటరమణ, గోపి పాల్గొన్నారు.